యూరియా కోసం పడిగాపులు!

- దుకాణాల ఎదుట రైతుల క్యూలైన్లు
- వర్షాలు పడడంతో పెరిగిన డిమాండ్
- జడ్చర్ల, నవాబ్‌పేటలో రైతులు ఆందోళన



నవాబుపేటలో సహకార సంఘం కార్యాలయం ఎదుట యూరియా కోసం క్యూలైన్ కట్టిన రైతులు

జడ్చర్ల/నవాబ్‌పేట: ఓ వైపు కురుస్తున్న వర్షాలు.. మరో వైపు పంటలు ఏపుగా పెరిగేందుకు కావలిసిన యూరియా, ఇతర కాంప్లెక్స్ ఎరువుల కొరత ఉన్న నేపథ్యంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి జడ్చర్ల నియోజకవర్గంలో నెలకొంది. యూరియా, ఎరువుల కోసం సంబంధిత దుకాణాల ఎదుట, సింగిల్ విండో కార్యాలయాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు. రోజుల తరబడి యూరియా కోసం ఎదురు చూస్తున్నా దొరకక పోవడంతో ఆందోళన చెందుతున్నారు. బుధవారం జడ్చర్ల, నవాబ్‌పేటలో యూరియా కోసం దుకాణాల ఎదుట రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. తిండి తిప్పలు మాని యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు. బాదేపల్లిలో యూరియా కోసం దుకాణాల నిర్వాహకులు టోకెన్లు ఇచ్చినా స్టాకు లేకపో వడంతో దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నా రు. యూరియా కోసం ఓ వైపు ఎదురు చూస్తుంటే లోపల వ్యాపారులు కుమ్మక్కై యూరి



జడ్చర్లలో ఆగ్రో ఫార్మసీ ఎదుట యూరియా కోసం పడిగాపులు గాస్తున్న రైతులు

యాను బ్లాక్ లో అమ్ముతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఒ క్కో రైతుకు రెండు బస్తాల యూరియా మాత్రమే ఇవ్వడంతో తమకు కావలిసినంత యూరియా దొ రకడం లేదని రైతులు పేర్కొంటున్నారు. పత్తి పంటతో పాటు మొక్కజొన్న, కంది తదితర పంటలకు యూరియా అవసరం ఎక్కువగా ఉంటోంది. ఇప్పటికైనా యూరియా సకాలంలో సరఫరా చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

కావాల్సినంత యూరియా ఉంది..

యూరియా కావాల్సినంత ఉంది. కాని తాజాగా రైతులు సాగు చేసిన పంటలకు సరి పోను యూరియాను ఇప్పటికే సరఫరా చేశాం. ప్రతి రోజు సహకార సంఘంలో దా దాపు వేయి బస్తాలు, ఇతర ఆగ్రో కేంద్రాల్లో వేయి బస్తాల చొప్పున అందిస్తున్నాం వరినాట్లు కాకుండానే యూరియా కావాలంటూ రావటం చూస్తే నిలువ కోసమేనని అనుకుంటున్నాం. అవసరానికంటే ఎక్కువ తీసుకుకోవాలనుకోవటం మానేయాలి. ఎకరానికి యూరియా అధికంగా వేస్తే దిగుబడి వస్తుందనుకోవటం పొరపాటు. వరి, మొక్కజొన్న పంటలు వాటికి కావాల్సినంత యూరియా ను మాత్రమే తీసుకుంటాయి.

– కృష్ణకిషోర్, వ్యవసాయ అధికారి, నవాబుపేట

కొరత కాదు జాప్యమే..

యూరియా కొరత లేదని, కేవలం జాప్యమేనని జడ్చర్ల మండల వ్యవసాయ అధికారి గోపినాథ్ తెలిపారు. జడ్చర్ల మండలానికి దాదాపు 3వేల మెట్రిక్ టన్నుల యూరియాకు గాను ఇప్పటికే వేయి మెట్రిక్ టన్నులకు పైగా యూరియా వచ్చిందన్నారు. సింగిల్ విండో ద్వారా కూడా యూరియాను పం

రెండు రోజులుగా పడిగాపులు..



యూరియా కోసం పొద్దున వచ్చాను. ఏ దుకాణం కాడి కి వెళ్లినా అయిపోయింద న్నారు. ఉన్న దుకాణం వ ద్దనేమో రైతులు నిండా ఉ న్నారు. రెండు రోజులుగా యూరియా కోసం ఎదురు చూస్తున్నాను. 8 ఎకరాలలో మొక్కజొన్నపంట సాగు చేశాను. సకాలంలో యూరి యా వేయక పోతే పైరు ఏపుగా పెరిగే పరిస్థితి లేకుండా పోతుంది.

– కృష్ణయ్య, రైతు, పెద్దపల్లి

తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం



వర్షాలు అనుకూలంగా కురుస్తున్నాయి. పంటలకు యూరి యా వేస్తే మంచి దిగుబడి వచ్చే పరిస్థితి ఉంది. 4 ఎకరాలలో పత్తి పంట సాగు చేశారు. రెండు మూడు రోజులుగా యూరియా కోసం ప్రయత్నిస్తు న్నాం. అయినా ఎక్కడా యూరియా దొరకడం లేదు.

– అనంతయ్య, రైతు, లింగంపేట

వరికి రెండు బస్తాలు సరిపోతుంది..



వరి పంటలకు ఎకరానికి 2 బస్తాల యూరియా సరిపోతుంది. మొక్కజొన్న పంటలకు సైతం అంతేమొతాదులో సరిపోతుంది. యూరియా దొరకదేమోనని ఒకరికి ఒకరు చెప్పుకోవటంతో క్యూలో నిలబడి తీసుకుంటున్నాం. పరిమితంగా ఇస్తుండటంతో ప్రతి రోజు యూరియా కోసం పని కట్టుకుని రావాల్సి వస్తుంది. దీంతో రోజు క్యూలైన్ల ఇబ్బందులు తప్పటం లేదు.

– తిరుపతయ్య, రైతు, దయాపంతులపల్లి

తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ



తహసీల్దార్ కిషన్‌నాయక్‌తో మాట్లాడుతున్న రెవెన్యూ అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి

భూత్పూర్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం రెవెన్యూ అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఇటీవల మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు సంబంధించిన దరఖాస్తుల వివరాలపై ఆరా తీశారు. రెవెన్యూ సదస్సులో ఎలాంటి సమస్యలపై ఎక్కువ దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ కిషన్‌నాయక్‌తో తెలుసుకున్నారు. ఆన్‌లైన్‌లో పొందుపర్చిన రెవెన్యూ సదస్సుల వివరాలను కంప్యూటర్‌లో క్షుణ్ణంగా పరిశీలించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. తహసీల్దార్ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా చూడాలని ఆదేశించారు. తహసీల్దార్ పరిధిలో లేని సమస్యలను ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిషన్‌నాయక్, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుల పదోన్నతులు చేపట్టాలి



అడ్డాకుల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న వెంకటేష్

అడ్డాకుల: ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు ప్రభుత్వం వెంటనే చేపట్టాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల వేతన సవరణ చేపట్టి పీఆర్‌సీని ప్రకటించాలని కోరారు. అడ్డాకుల తహసీల్దార్ కార్యాలయం ముందు బుధవారం టీఎస్ యూటీఎఫ్ నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం 30 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ శేఖర్‌కు అందజేశారు. ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని, 40 మంది విద్యార్థులు ఉన్న ప్రతి ప్రాథమిక పాఠశాలకు తరగతికి ఒక టీచర్ ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తోందని విమర్శించారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి ఎంఈఓ, డిప్యూటీ ఈఓ, డైట్, బీఈడీ లెక్చరర్లు, జూనియర్ కాలేజీ లెక్చరర్ పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి సుదర్శన్, మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నాగమద్దిలేటి, చిన్నయ్య, గౌరవ సలహాదారు రాములు ఉన్నారు.

టీఎన్‌జీఓ ఉద్యోగుల పక్షాన పోరాటం

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): టీఎన్‌జీఓ యూనియన్ ఉద్యోగుల పక్షాన నిలబడి పోరాటం చేయాలని అడిషనల్ కలెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి అన్నారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆయనను బుధవారం తన చాంబర్‌లో టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు రాజీవ్‌రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల పక్షాన నిలబడి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలన్నారు. కార్యక్రమంలో టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు రాజీవ్‌రెడ్డి, జిల్లా కా ర్యదర్శి చంద్రనాయక్, అసోసియేట్ అధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి, కోశాధికారి కృష్ణమోహన్, ఉపాధ్యక్షులు వెంకట్ రాంరెడ్డి, నందకిషోర్, యుగేందర్‌నాయుడు, జాయింట్ సెక్రటరీ కృష్ణకాంత్, ప్రియాంక, మల్లయ్య, కార్యాలయం కార్యదర్శి దేవేందర్‌కేసిరెడ్డి, ప్రచార కార్యదర్శి మధుసూదన్, పట్టణ అధ్యక్షుడు పటేల్ మహేశ్వర్‌రెడ్డి, కార్యదర్శి కృష్ణకుమార్‌గౌడ్, కర్ణయ్య, సౌకత్, రవి, అలీ, ప్రశాంత్‌రెడ్డి ఉన్నారు.

రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి

మహబూబ్‌నగర్ (వ్యవసాయం): పంటల సాగులో రసాయనాల వినియోగం తగ్గించాలని ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ అర్చన రైతులకు సూచించారు. మండలంలోని మాచన్‌పల్లి గ్రామంలో సమగ్ర యాజమాన్య పద్ధతులపై వ్యవసాయ శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వరి, కంది, జొన్న పంటలలో పోషక నిర్వాహణ, చీడపీడల నివారణ, సస్యరక్షణ చర్యల గురించి వివరించారు.

పీయూలో హాస్టల్‌కు వార్డెన్‌ల నియామకం

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పీయూ క్యాంపస్‌లో ఉన్న నాలుగు హాస్టళ్లకు సంబంధించి వార్డెన్‌లను నియమిస్తూ వీసీ శ్రీనివాస్ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈమేరకు బాలికల హాస్టల్‌కు కంప్యూటర్ విభాగానికి చెందిన సబిత, బాలుర హాస్టల్‌కు కెమిస్ట్రీ విభాగానికి చెందిన సుదర్శన్, కామర్స్ విభాగానికి చెందిన ఫెంకటేష్, కొత్త పీజీ బాలుర హాస్టల్‌కు ఎంబీఏ విభాగానికి చెందిన అర్జున్‌కుమార్‌లను నియమించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ హాస్టళ్ల విద్యార్థులకు మంచి వసతులు నాణ్యమైన భోజనం అందించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ రమేష్‌బాబు, చీఫ్ వార్డెన్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంవీఎస్‌లో దాశరథి శతజయంతి వేడుకలు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో దాశరథి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎచ్‌ఓడీ స్వప్న భువకర్ మాట్లాడుతూ దాశరథి సాహిత జీవితం నేటి తరం యువతకు ఆదర్శమని, తెలుగు సాహిత్యాన్ని బతికించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మారెప్ప, జనార్దన్ విద్యార్థులు పాల్గొన్నారు.

సబ్సిడీ పరికరాలు సద్వినియోగం చేసుకోండి



హన్వాడ: ప్రభుత్వం సబ్సిడీ ద్వారా పంపిణీ చేసిన పరికరాలను రైతులు సద్వినియోగం చేసు కోవాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి వేణుగోపాల్ సూచించారు. బుధవారం ఆయన మండ ల కేంద్రం శివారులో సాగవుతున్న పంటలను పరిశీలించారు. ప్రభుత్వం (ఎంఐడీహెచ్) మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆఫ్ హార్టికల్చర్ క్రింద రైతులు రాజిరెడ్డి, విజయలక్ష్మిలు ఆరు ఎకరాల్లో సాగు చేస్తున్న మామిడితోటలకు రాయితీతో కూడిన డ్రిప్‌ను పొందారు. డ్రిప్‌ను పరిశీలించిన జిల్లా ఉద్యాన అధికారి దాని వినియోగం, పర్టిగేషన్ ద్వారా ఎలాంటి మందులు మొక్కలకు అందించాలనే దానిపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో మండల ఉద్యానశాఖ అధికారి స్వప్న, పాల్గొన్నారు.

పీయూలో క్యాంటీన్ తెరవాలని వినతి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పీయూలో ఇటీవల నిర్మించిన క్యాంటీన్‌ను వెంటనే తెరవాలని డిమాండ్ చేస్తూ ఎంఎస్‌ఎఫ్ సంఘం నాయకులు వీసీ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు కార్తిక్ మాట్లాడుతూ పీయూ పరిధిలోని 130 కళాశాలలకు చెందిన విద్యార్థులు పలు సర్టిఫికెట్ల కోసం పీయూకు వస్తుంటారని, వారికి పీయూలో కనీసం భోజనం కూడా దొరకడం లేదన్నారు. యూనివర్సిటీ అధికారులు, కాంట్రాక్టర్ల మధ్య పర్సంటేజీల వ్యవహారం వల్ల ఇప్పటికే చాలా కాలం నుంచి క్యాంటీన్ భవనం ఖాళీగా ఉందన్నారు. వెంటనే దాన్ని తెరవాలని 10 రోజుల్లో అధికారులు దాన్ని తెరవకపోతే విద్యార్థి సంఘం త రఫున దాన్ని తెరుస్తామని తెలిపారు. కార్యక్రమంలో గణేష్, రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

అన్ని పరీక్షలు రాసేందుకు అనుమతి ఇవ్వాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: డిగ్రీ ఆరో సెమిస్టర్లో ఇన్స్టాంట్ పరీక్షలు అన్ని రాసేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో నాయకులు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రవీణకు వినతి పత్రం అందజేశారు. ఏబీవీపీ సెక్రటరీ రవితేజా మాట్లాడుతూ 6 సెమిస్టర్‌లో కేవలం 2 సబ్జెక్టులు రాసేందుకు అవకాశం ఉందని, అంతకన్న ఎక్కువ బ్యాక్‌లాగ్స్ ఉన్న విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీని వల్ల ఒక విద్యాసంవత్సరం కోల్పోతున్నారని, వారికి ఎక్కువ సబ్జెక్టులు రాసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు.

ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలి

చిన్నచింతకుంట: మండల కేంద్రంలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, క్రీడ మరియు యువజన సంక్షేమ శాఖ మంత్రి వాటి శ్రీహరికి బుధవారం గ్రామస్తులు ఎస్ వెంకటేష్, ఎస్ శేఖర్‌లు వినతిపత్రం అందజేశారు.

రేషన్‌కార్డులకు దరఖాస్తు పెట్టుకోవచ్చు

మహమ్మదాబాద్: మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో రేషన్‌కార్డులు లేనివారు నూతనంగా కార్డుల కోసం దరఖాస్తులు పెట్టుకోవాలని మండల తహసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి తెలిపారు. కాంతకాలంగా మండలంలో నూతన రేషన్‌కార్డుల ఆప్షన్ లేక ప్రజలు అవస్థలు పడ్డారు. మండలంలోని మీసేవ కేంద్రాల్లో లబ్ధిదారులు దరఖాస్తులు పెట్టుకోవాలని తెలిపారు.

క్లుప్తంగా

‘పది’ టాపర్లకు నగదు పురస్కారం

నవాబుపేట: ప్రభుత్వ పాఠశాలలో చదివి ‘పది’లో టాపర్లుగా నిలిచిన ఇప్పటూర్ జెడ్పీ పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ పాలమూర్ ఆధ్వర్యంలో నగదు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నందిని, కీర్తన, అఫ్రీన్‌లకు రూ.5వేల చొప్పున నగదు అందజేశారు. గ్రామానికి చెందిన కళాశాల అధ్యాపకుడు శ్రీనివాస్ సైతం రూ.1,116 చొప్పున విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో వజ్రలింగం, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు రామ్‌కుమార్, బాబుల్‌రెడ్డి, శ్రీహరి, విజయకుమార్ రెడ్డి, జయరాజ్, పాఠశాల కమిటీ చైర్మన్ శామలమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులు పరిశుభ్రత పాటించాలి



నవాబుపేట: విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని మండల అభివృద్ధి అధికారి జయరాం నాయక్, వైద్యాధికారి తేజశ్రీలు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని కేజీబీవీలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వారి వెంట ఈ ఓపీఆర్డీ నసీర్ అహ్మద్, ప్రిన్సిపాల్ మాధవి, వైద్య సిబ్బంది శ్రీనివాస్, రాములు, నిర్మల, మాధవి ఉన్నారు.

సోలార్ కంపెనీలో రాగి వైరు చోరీ

మిడ్జిల్: మండలంలోని బోయిన్‌పల్లి గ్రామ శివారులో సోలార్ కంపెనీలో గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి 15 వేల మీటర్ల రాగి వైరు చోరీ చేయడం జరిగిందని ఎస్‌ఐ శివనాగేశ్వర్ నాయుడు తెలిపారు. కంపెనీ యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

బాలగంగాధర్ తిలక్, చంద్రశేఖర్‌ల జయంతి



జడ్చర్ల టౌన్: స్వాతంత్య్ర సమరయోధుడు బాలగంగాధర్, చంద్రశేఖర్ ఆజాద్ జయంతి పురస్కరించుకుని బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వర ఎంప్లాయిస్ కాలనీలో ఘన నివాళులర్పించారు. కాలనీ ఉత్సవ మండపం వద్ద ఇద్దరు మహనీయుల చిత్రపటాలు ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు గట వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి యలకంటి భాస్కర్, కోశాధికారి రత్నశేఖర్, ఉపాధ్యక్షుడు సున్నం జంగయ్య, కాలనీ వాసులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

దేవరకద్ర: మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకు అధికారులు బాధిత కుటుంబానికి రూ.5 లక్షల చెక్కును బుధవారం అందజేశారు. చిన్నచింతకుంట మండలం బండర్‌పల్లి గ్రామానికి చెందిన పూగంటి లక్ష్మారెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన గతంలో బ్యాంకు ద్వారా కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకోవడం వల్ల మృతి చెందిన తరువాత నామినిగా ఉన్న భార్య అనురాధకు బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ మురళీ కృష్ణ చెక్కు అందజేశారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది తిలక్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్రలో విస్తృత తనిఖీ



దేవరకద్ర: దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో బుధవారం వ్యవసాయ, రెవెన్యూ అధికారులు, పోలీసులు విస్తృత తనిఖీ నిర్వహించారు. ప్రభుత్వం సబ్సిడీగా అందించే యూరియాను కొందరు పెట్రోల్ బంకుల యజమానులు, కోళ్ల ఫామ్‌ల నిర్వాహకులు ఇతర రకాలుగా ఉపయోగిస్తున్నారని తెలియడంతో ఈ తనిఖీ నిర్వహించారు. దేవరకద్రలోని పెట్రోల్ బంకులను, చుట్టు పక్కల ఉన్న కోళ్ల ఫామ్‌లను తనిఖీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీ నిర్వహించినట్లు సహాయ సంచాలకులు మాధవీలత తెలిపారు. వ్యవసాయ అవసరాలకే యూరియా వాడాలని పరిశ్రమలలో వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తనిఖీలో తహసీల్దార్ కృష్ణయ్య, ఏఓ రాజేందర్ అగర్వాల్, పోలీసు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



రైతు బీమా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

చిన్నచింతకుంట: రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. చిన్నచింతకుంట మండలం పర్దీపురం గ్రామానికి చెందిన మక్తల్ శ్రీధర్‌రెడ్డి కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ప్రభుత్వం నుంచి వచ్చిన రూ.5 లక్షల రైతు బీమా చెక్కును బుధవారం దమగ్నాపురంలో ఎమ్మెల్యే నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. అందుకు రైతులకు రైతుబీమా, రైతు భరోసా, పంట బోనస్ వంటి సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతుందన్నారు. కార్యక్రమంలో అప్పంపల్లి సింగిల్‌విండో డైరెక్టర్ సురేందర్‌రెడ్డి, పర్దీపురం గ్రామస్తులు ఉన్నారు.

పల్లెపల్లెకు అభివృద్ధి ఫలాలు



రుసుంపల్లిలో ఆధునిక విద్యను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

గండేడ్: పల్లెపల్లెకు కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి ఫలాలు అందించిందని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రుసుంపల్లి ఎంపీయూపీఎస్ పాఠశాలలో ఆధునిక సాంకేతిక విద్యను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు ప్రైవేటు విద్యార్థులతో పోటీ పడాలంటే ఆధునిక విద్యను చదవాలన్నారు. నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన అనంతరం అటవీశాఖ అధికారులతో కలిసి వనమహోత్సవంలో పాల్గొన్నారు.ఆశిరెడ్డిపల్లి, కొమిరెడ్డిపల్లి, అంచన్‌పల్లి గ్రామాల్లో సీసీరోడ్లను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, పార్టీ నాయకులు అనంతలక్ష్మారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాములు, శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, ఎంఈఓ జనార్దన్, ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, సీఎంఓ బాలునాయక్ రుసుంపల్లి పాఠశాల హెచ్‌ఎం చంద్రకాంత్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు

మహబూబ్‌నగర్ రూరల్: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.రవి కుమార్, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.రవీందర్‌గౌడ్‌లు మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్సీ ఇవ్వకుండా జాప్యం చేస్తోందన్నారు. పీఆర్సీ నివేదిక వెలువరించి వెంటనే పీఆర్సీ ప్రకటించాలని, ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల షెడ్యూల్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కులగణన సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్స్ ఇవ్వాలని, లేనిపక్షంలో ఆగస్టు 1న కలెక్టరేట్ ధర్నా చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు అక్తర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి ఎం.అంజిలయ్య, డీటీఎఫ్ మండల అధ్యక్షుడు బి.నర్సప్ప, ప్రధాన కార్యదర్శి ఓంకార్, టీఎస్ యూటీఎఫ్ మండల ఉపాధ్యక్షుడు రవికుమార్, కోశాధికారి వి.రాములు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి



జిల్లా మహాసభల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

మహబూబ్‌నగర్ న్యూటౌన్: క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని సీపీఐ సీనియర్ నాయకులు ఎం.నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం సీపీఐ కార్యాలయంలో జిల్లా 23వ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బ్యాంగి బాలకిషన్ మాట్లాడారు. ఆగస్టు 5, 6 తేదీల్లో సీపీఐ 23వ జిల్లా మహాసభలు జడ్చర్ల పట్టణంలో నిర్వహి స్తున్నామన్నారు. ఈ మహాసభలో జిల్లా సాగునీటి సమస్యపై, కృష్ణ బేసిన్లో పాలమూరుకు రావలిసిన నీటి వాటపై చర్చించడం జరుగుతుందన్నారు. ఆగస్టు 5న బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి హాజరవుతారని తెలిపారు. 6న ప్రతినిధుల మహాసభకు రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ గారు పాల్గొంటారని తెలిపారు.

కూలీలు తడవకుండా కవర్స్ పంపిణీ

రాజాపూర్: వ్యవసాయ పనులకు వెళ్లే దినసరి కూలీలు తడవకుండా రాయపల్లి గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీరు ప్రశాంత్‌చారి బుధవారం యాభై మంది మహిళలకు రేయిన్ కవర్స్‌ను అందజేశారు. దీంతో వ్యవసాయకూలీలు ప్రశాంత్‌చారికి ధన్యవాదాలు తెలిపారు. సేవా కార్యక్రమాలు చేస్తున్న ప్రశాంత్‌చారిని అభినందిస్తున్నారు.

విద్యార్థులకు బ్యాగులు, నోటుబుక్కుల పంపిణీ

రాజాపూర్: మండలంలోని తిర్మలాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం ఆశాజ్యోతి ఫౌడేషన్ ఆధ్వర్యంలో బ్యాగులు, నోటుబుక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పేద, మధ్య తరగతి వారు ఉంటారని, అటాంటి విద్యార్థులకు చేయూతనందించిన ఆశాజ్యోతి ఫౌడేషన్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఆశాజ్యోతిఫౌండేషన్ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్ల పాత్ర కీలకం



మహబూబ్‌నగర్ క్రైం: ఆర్టీసీ డ్రైవర్లు ప్రతి ఒక్కరూ బాధ్యతతో డ్రైవింగ్ చేయాలని, ప్రజల ప్రాణాలను కాపాడేందుకు తమ పాత్ర ఎంత ముఖ్యం అనే విషయాన్ని అందరూ గుర్తించుకోవాలని ట్రాఫిక్ సీఐ భగవంతురెడ్డి అన్నారు. ట్రాఫిక్ పోలీస్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో 80మంది ఆర్టీసీ డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు ఎలా జరుగుతాయో? డ్రంక్ అండ్‌డ్రైవ్ వల్ల ఏర్పాడే ప్రమాదకర పరిస్థితులు, ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోతే ఎదురయ్యే చట్టపరమైన సమస్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఐ వివరించారు. రోడ్డు భద్రతకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలన్నారు. ప్రతి బస్సు డ్రైవర్‌ఖ ప్రయాణికులను ఎంతో సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



గండేడ్: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మల్లమ్మ తెలిపారు. నషాముక్తభారత్ కార్యక్రమంలో బాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో మొదటిస్థానం పొందిన అరవింద్‌కు బహుమతి అందించారు. ఈసందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు మత్తుపదార్థాలు తీసుకోవద్దని వాటివల్ల కలిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి జనార్దన్ ఉపాధ్యాయులు కల్యాణి, రమణ, సభిసిబ్బంది శిరీన్, రాధమ్మ పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

కోయిల్‌కొండ: ఉద్యోగ ఉపాధ్యాయ, విద్యారంగంలో ఉన్న పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ రాజాగణేష్‌కు వినతిపత్రం సమర్పించారు. టీఎస్‌యూటీఎఫ్, డీటీఎఫ్, టీపీటీఎఫ్‌ల సంఘాల నాయకులు పాల్గొన్నారు.